

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను అరికట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**చర్ల జులై 2 నవభూమి ప్రతినిధి:** ఈనెల 9వ తారీఖున అన్ని ప్రజాసంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో సత్యనారాయణపురం గ్రామ శాఖ నేతృత్వంలో రెండు రోజులపాటు నిర్వహించిన సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన .సిపిఎం పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే అంశాన్ని బోధించి మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దొడ్డిదారిని తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకించి బిజెపి ప్రభుత్వాన్ని కట్టడి చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకటితో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆయన విమర్శించారు. అర్హత లేని ధనికులకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెట్టి నిరుపేదల నడ్డి విరిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఓటును నోట్ తో కొనుక్కొని ఖర్చుపెట్టిన సొమ్ములకు మూడు, నాలుగు వంతులు మూటలు కూడా పెట్టుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించడం మినహా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి తీర్చక గత బిఆర్ఎస్ ప్రభుత్వం దారిలోనే ప్రయాణిస్తుందని ఆయన విమర్శించారు. విచ్చలవిడిగా ఇసుక ర్యాంపులు అనుమతులు ఇచ్చి రహదారులు ఏ ఒక్క రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోగా నిధులు మంజూరు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే చెర్ల నుంచి వెంకటాపురం వెళ్లడానికి భద్రాచలం డివిజన్ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, నిండు వర్షాకాలంలో చర్ల నుంచి భద్రాచలం వెళ్లే పరిస్థితి కూడా ఉండదని తూర్పాక వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడమే ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చా రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, పాయం రాధాకుమారి, బందెల చంటి, దొడ్డిహరి నాగ వర్మ, షారోని, చంద్రం, శాఖా కార్యదర్శులు శాఖ సభ్యులు పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు పాలుగున్నారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి


2

- 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**కొత్తగూడెం జులై 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా లోని జీకేఓసి ఏరియా స్టోర్స్ లో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్స్ నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఐ ఎన్ టీ యూ సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వీరాస్వామి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకున్నామని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను



కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా సింగరేణి సంస్థను పరిరక్షించే విధంగా జాతీయ సంఘాల జేఏసీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు

# నవభూమి

## జిల్లా అనుబంధం

03 జులై,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారానికి మార్గం
- భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదే
- గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపు





**ములకలపల్లి జులై 2 నవభూమి:** భవిష్యత్తు కాలం అంతా కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న సిపిఎం రాజాకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ నిర్మాణం - పని పద్ధతులు అనే అంశంపై క్లాసు అన్నవరపు కనకయ్య బోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామ స్థాయి ప్రజా పోరాటాలతో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరిచి ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక హక్కులపైన లౌకిక ప్రజాస్వామ్యం మీద దాడికి ప్రయత్నిస్తుందని మోడీ ప్రభుత్వం గద్దె దించే వరకు పోరుకు సిద్ధం అవ్వాలని అన్నారు. దేశంలో కులాల, మతాల మధ్య మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను ఖండించాలని డిమాండ్ చేశారు. అడవులను ఖనిజా సంపద పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళ కొడుతుందని మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండాకట్టాలని అన్నారు. టైగర్ జోన్ పేరుతో అదివాసీలను ఆదివాసీ గ్రామలను అడవికి దూరం చేసే కుట్ర మానుకోకపోతే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గ్రామ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో జరిగే పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మండల నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా, గౌరీ నాగేశ్వరరావు, పాయం అమల, సోయం కృష్ణ, అనసూర్య, గోపగాని లక్ష్మీనరసయ్య, బైరు ప్రసాద్, సోయం కృష్ణ, కోంద్రు రాఘవయ్య, చేదే పద్మావతి, శ్రీరాములు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



**ఖమ్మం, జులై 2 నవభూమి ప్రతినిధి:** 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్



**అశ్వాపురం జులై 2 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ వారం రోజులుగా ఎండతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో మండల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృది ఎక్కువగా ఉంటుందన్నారు. తప్పనిసరిగా ప్రజలందరూ నీటిని వేడి చేసుకుని చల్లారిన తరువాత తాగాలన్నారు సీజన్ లో ప్రజలు వర్షం నీటిలో తడవకుండా జాగ్రత్త వహించాలి మరియు ఏమైనా అనారోగ్య లక్షణాలు కనబడితే వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నందువలన మండల గ్రామపంచాయతీ అధికారులు కూడా పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు రాకుండా చేయవలసిన పనులన్నీ సక్రమంగా నిర్వర్తించాలి అదేవిధంగా బ్లీచింగ్ చల్లడం గాని, దోమల నివారణ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం గాని, వీధి దీపాలతో వెలుగులు అందించడం గాని, పంచాయతీ వీధులలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి,అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉండాలని తెలియజేస్తున్నాము లేని యెడల బిఆర్ఎస్ పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు

# అక్రంను పరామర్శించిన జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం జులై 2 నవభూమి ప్రతినిధి:** కాంగో లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనీస్ తండ్రి, రిటైర్డ్ సింగరేణి కార్మికుడు అక్రమ్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బుధవారం పరామర్శించారు. శ్రీనగర్ కాలనీ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా వెంట సిపిఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్ ఉన్నారు

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

**(1వ పేజీ తరువాయి)** కొత్తగూడెం ఏరియాలోని అన్ని సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్ , జీకేఓసి పిట్ కార్యదర్శి ఎం ఆర్ కే ప్రసాద్ ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బ్రాంచ్ సహాయ కార్యదర్శి, గట్టయ్య, సాంబమర్తి, శేషగిరిరావు, సందబోయిన శ్రీనివాస్, హీరాలాల్, కోటి, రవి, వింజపురి వినయ్, ప్రసాద్, దండ శ్రీనివాస్, సాగర్, సురేష్, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, అవినాష్, లిఖిత్, దీక్షిత్, నాగరాజు, రాజేష్, మొయినుద్దీన్, కుసన నరేందర్, వేముల నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పీవో బి. రాహుల్

**భద్రాచలం జులై 2 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఆయన పరిశీలించారు. ముందుగా మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు ఇంగ్లీష్ పదాలను బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను తెలుగులో చెప్పించుకున్నారు. అనంతరం ఆరు నుండి 9వ తరగతి వరకు నిర్వహిస్తున్న క్లాసులను ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనా తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో ఇంగ్లీష్ పదాలను వారి చేత బోర్డుపై రాయించి వాటి అర్థాలను తెలుగులో పూర్తిగా చెప్పేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ సంవత్సరం ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటికలు, ఏకపాత్రాభినయానికి సంబంధించిన కళల పట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వాటికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించి అన్ని పాఠశాలలకు పంపిస్తామని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరసింహారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.










# ప్రజల ప్రాణాలు పోయేదాకా అధికారులు పట్టించుకోరా

■ న్యూడెమోక్రసీ నేత ముసలి సతీష్





**చర్ల జులై 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో దాదాపు వెయ్యి లారీలకు పైగా రోడ్లమీద బుధవారం నిలిచిపోయి ఉన్నాయి. అధికారులు మాత్రం దున్నపోతు మీద వర్షం పడినట్టుగా వివరిస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. వేల లారీలు చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారులను ఆక్రమిస్తున్నాయని, రోడ్ల మీద నిలిపివేసిన ఇసుక లారీల పైన అధికారులు చర్యలు మాత్రం తీసుకోవడం లేదని ముసలి సతీష్ అన్నారు. గత నాలుగు రోజుల క్రితం వెంకటాపురం నుంచి భద్రాచలం కి వెళ్లే అంబులెన్స్ లో ఒక మహిళ గంటసేపు నొప్పులతో వేల లారీలు రోడ్లమీద నిలిచిపోయి ఉండటం కారణంగా ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోయి తీవ్ర అవస్థలకు గురైందని ఇది అధికారులకు తెలిసిందే కానీ ఈరోజు కూడా వేల లారీలు రోడ్లమీద నిలిపివేసి ఉన్నా పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు, రైతులు, విద్యర్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని, కనీసం ప్రాణాపాయ స్థితిలోఅంబులెన్సులకు కూడా దారిలేని పరిస్థితి ఇక్కడ ఉందని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న లారీలన్నీ రోడ్లమీద నుండి తీపియాలని, ఈ రోడ్లు రేసింగ్ కాంట్రాక్టర్ల సొంత రోడ్లు కాదని ప్రజలు కట్టే పన్నులతో నిర్మించిన రోడ్లని ముసలి సతీష్ అన్నారు గత రెండు సంవత్సరాలుగా వేల లారీలు రోడ్లమీద తిరగడం కారణంగా తూర్పాక దగ్గర ఉన్న బ్రిడ్జి కుంగిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటా ఉన్నారు. అట్లాగే చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో ఏకన్న గూడెం లో ఉన్న బ్రిడ్జి మొత్తం కృంగిపోవడం కారణంగా గత మూడు నెలలుగా రాకపోకలు అతరాయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి రోడ్లమీద లారీలు తీయించకపోతే ప్రజలు ఐక్యం చేసుకొని ఉద్యమం తీవ్రతరం చేస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా హెచ్చరిస్తున్నాం.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పిలుపు




**చర్ల జులై 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోవు సభలో 15వేల మంది గ్రామస్థాయి నాయకుల సమక్షంలో ఏర్పాటు చేయబోయే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ భారీ బహిరంగ సభకు ప్రధాన అతిథిగా భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ ప్రెసిడెంట్లు, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు, అనేకమంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. కావున ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా నల్లపు దుర్గాప్రసాద్ కోరారు

# నిమ్మ వాగుపై బ్రిడ్జిని నిర్మించాలి

## సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**ఏన్కూరు, నవభూమి, జూన్ 2 :** మండలం పరిధిలో జన్నారం, ఆరికాయలపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నిమ్మ వాగు పై బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిమ్మ వాగుపై బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇరువైపులా ఏన్కూరు కొణిజర్ల రైతుల వ్యవసాయ భూములు తో పాటు జన్నారం, ఆరికాయలపాడు, గద్దలగూడెం, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, విక్రమ్ నగర్ తో పాటు రఘునాథపాలెం తదితర గ్రామాల ప్రజలకు వెళ్ళటానికి సౌకర్యం కలుగుతుంది అన్నారు.వర్షాకాలంలో వాగు నిండుగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలు నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటి కి స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే ప్రజలను సమీకరించి బ్రిడ్జి సాధన కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బ్రిడ్జి సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# మచ్చ బొల్లారం డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 2:** మచ్చ బొల్లారం డివిజన్ లోని లాల్ రెడ్డి కాలనీలో తొమ్మిది లక్షల వ్యయంతో కూడిన అంతర్గత రోడ్డుకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ జితేంద్రనాథ్. ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా అభివృద్ధిపరిచి కాలనీవాసులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించుట తన ముఖ్య కర్తవ్యం అని తెలియపరిచారు.

# గ్రామ సంఘం ఆఫీస్ బేరర్స్‌కు మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమం

**అశ్వాపురం జులై 2 నవభూమి:** అశ్వాపురం మండలం ఎంఎంఎస్ ఆఫీస్ అశ్వాపురం కార్యాలయం నందు నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం ఆఫీస్ బేరర్స్ వారికి మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించి బుధవారం ముగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేర్ఫ్ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు, పంచ సూత్రాలు పాటించి ఉత్తమ సంఘాలు, గ్రామ సంఘంగాలుగా రూపొందించటుకు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు, కట్టుబాట్లను అనుసరింప చేయటం, గ్రామ సంఘం ఓబీలు విధులు బాధ్యతలు నిర్వర్తించటం కొరకు సమావేశాల నిర్వహణ, పంచ సూత్రాలు, పుస్తక నిర్వహణ చేయడం తోపాటు 2025 – 26 సంవత్సరం ఆర్థిక లక్ష్యం బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా సభ్యులకు రుణాలమంజూరు చేయుట, వడ్డీ లేని రుణాలు, సామాజిక భద్రత పథకాలు లోన్ బీమా,ప్రమాద బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం ద్వారా గ్రామ సంఘ సహాయకులు విధులు బాధ్యతలు వివరించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధానాలు శిక్షణలో అవగాహన కల్పించడం జరిగింది. పామ్, నాన్ ఫామ్, పోషకాహారం, జండర్, ఎంటర్ప్రైజెస్, తదితర కార్యక్రమాలతో ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకొని పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో



పాలుపంచుకోవాలని గ్రామ సంఘ పదాధికారులకు శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ట్రైనింగ్ ఇచ్చినవారు ఈ కార్యక్రమంలో పాలమూరు మహా సమైక్య సీనియర్ సిఆర్పిలు వెంకటేశ్వరమ్మ, సలీమా బేగం, వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు కుంజ సునీత, కార్యదర్శి పాయవాణి, కోశాధికారి కుంజ సుజాత, సేర్ఫ్ ఉద్యోగులు, ఏపియం సత్యనారాయణ, శ్రీరామ్, ఐకెపి సీసీలు కాటసాని రాధ రెడ్డి, కళావతి, చిలకా శోభారాణి, విజయలక్ష్మి, అకౌంటెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దు

## ■ గుండాల సిఐ రవీందర్ హితవు



**గుండాల జులై 2 నవభూమి:** గుండాల మండలంలోని వెన్నెల బైలు, సర్వాపురం, చీమలగూడెం గ్రామాలలో గుండాల సీఐ రవీందర్, గుండాల ఎస్ఐ సైదా రవూఫ్, కొమరారం ఎస్ఐ నాగుల్ మీరా లు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసులకు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్తులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి యువత నిండు జీవితాలను అర్ధంతరా చేసుకోవద్దని





పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటు న్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెల బైలు గ్రామంలోని యువతకు గుండాల సిఐ రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా వాలీబాల్ కిట్టును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుండాల, కొమరారం పియస్. సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# చేయూతనిచ్చిన చిన్ననాటి స్నేహితులు

## ■ మృతుడి కుటుంబ సభ్యులకు రూ.38,300వేల నగదు వితరణ

**కొత్తగూడెం జులై 2 నవభూమి ప్రతినిధి:** చిన్ననాటి స్నేహితుడు రైలు ప్రమాదంలో మృతి చెందడంతో వారి పరిస్థితిని అర్థం చేసుకున్న పదవ తరగతి క్లాస్మేట్స్ ( చిన్ననాటి స్నేహితులు) తమ దాతృత్వాన్ని చాటుకున్న సంఘటన బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్లో నివసించే పుల్లూరి సుభాష్ , లోడింగ్ అన్లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికుడిగా పనులు చేసుకుంటూ జీవించేవాడు, గత నెల జూన్ 15 తేదీన హైదరాబాదు నుండి రుద్రంపూర్ వస్తున్న క్రమంలో జనగామ జిల్లా రఘునాథ్ పల్లి వద్ద ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మృతి చెందాడు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని, సుభాష్ కుమార్తె చదువు మధ్యలో ఆగిపోవద్దని భావించి తమవంతుగా ఎంతో కొంత ఆర్థిక సాయం అందజేయాలని ఆ కుటుంబానికి అండగా ఉండాలని భావించి చిన్ననాటి



స్నేహితులు కలిసి సేకరించిన 33,800 వేల రూపాయలు నగదును సుభాష్ సతీమణి పుల్లూరి రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లో షాబుద్దీన్, ఖాజా, స్వరూప నిర్మల, రాణి మాలతి హేమలత, అక్రమ్, భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు

## ఎర్రుపాలెం మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



**ఎర్రుపాలెం, నవభూమి, జూలై 2:** ఎర్రుపాలెం మార్కెట్ యార్డును మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం సందర్శించి పరిశీలించారు.మార్కెట్ యార్డులో ఉన్న మౌలిక సదుపాయాలు,యార్డు నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు మార్కెట్ యార్డు ను అభివృద్ధి చేయడానికి చైర్మన్ మరియు పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులతో మార్కెట్ యార్డ్ ను పరిశీలించి అంచనాలను తయారు చేయుటకు అధికారులు కొలతలను తీసుకున్నారు.యార్డులో ఉన్న మౌలిక సదుపాయాలను యార్డ్ నిర్వాహణతదితర అంశాలపై చర్చించా రు.ఈ కార్యక్రమంలో అనుమోలు వెంకట కృష్ణారావు,కడియం శ్రీనివాసరావు,నాగి రెడ్డి,ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు, రాజీవ్ గాంధీ,కంచర్ల వెంకట నరసయ్య, దేవరకొండ శ్రీను,మొగిలి అప్పారావు, షభష్,బాజీ,బుర్ర నారాయణ,కోటపాటి తిరుమలరావు, రామకృష్ణ, దేవరకొండ రవి, అధికారులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు

## స్వామివారి ఆలయం వద్ద వనమహోత్సవ కార్యక్రమం



**ఎర్రుపాలెం, నవభూమి, జూలై 2 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో బుధవారం వన మహోత్సవకార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశముల మేరకు స్వామి వారి దేవస్థానమునందు వనమహోత్సవ కార్య క్రమంనిర్వహించారు. వనమహోత్సవ కార్యక్రమములో భాగంగా దేవాలయ ప్రాంగణమునందు మామిడి, రావి, ఉసిరి, వేప, మారేడు మొదలైనమొక్కలు నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,పర్యవేక్షణ అధికారి విజయ కుమారి,అర్చకులు మురలీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ, రామకృష్ణ శాస్త్రి, చక్రధర్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, మస్తాన్, కొండ, మారుతీ రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## పోశెట్టి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, జూలై 2, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశెట్టి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను డివిజన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పిల్ ప్రసాద్, కాసాని శంకర్, మోజస్, అర్జున్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు

■ కార్మికులకు రెయిన్ కోట్లు

■ విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ





**కల్లూరు, నవభూమి, జూలై 2:** కల్లూరు మండలం ఎర్ర బోయినపల్లి గ్రామ నివాసి, సత్తుపల్లి నియోజకవర్గ యువజన బిఆర్ఎస్ నాయకులు, పోట్రు లక్ష్మయ్య మెమోరియల్, చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు కల్లూరు మండలంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యజ్ఞా నారాయణపురం గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న 108 ,102 వైద్య సిబ్బందికి, విద్యుత్ శాఖ ఉద్యోగస్తులకు రూ.40 వేల విలువ గల రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు పలకలు పెన్సిల్లు, పుస్తకాలు, భోజనం ప్లేట్లు, గ్లాసులు తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు కార్మికులు





తడవకుండా ఉండేందుకు రెయిన్ కోట్లు అందించామని చెప్పారు. కార్మికులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోట్రు కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్, గద్దె నరేష్, రావి సూర్యనారాయణ, సామినేని నవీన్ , రావి రాంబాబు ,ఆళ్ల కమలకరావు ,కట్ట నరేష్ , ఇంజం వంశీకృష్ణ, నరసింహారావు, రాము, జగదీష్, ఆ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ యువత పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో శ్రీ కోదండరాముని దేవాలయ వార్షికోత్సవం

**చింతకాని, నవభూమి, జూలై 02 :** మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రాముని దేవాలయం 8వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి, హర్షవర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని గ్రామం పాడిపంటలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి బుచ్చిబాబు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,తుల్లూరు ఫరీద్ బాబు, కూచిపూడి సురేష్, మునగాల హనుమంతరావు, గ్రామ పెద్దలు ఆళ్ళ శ్రీనివాసరావు, బద్రి కాశి,నరేష్ బాబు, షేక్ అబ్దుల్ నబీ, భజన బృందం చెరుకూరి రాజ్య లక్ష్మి,లీలావతి, దమ్మాలపాటి రమ,శివకుమారి గ్రామస్తులు పాల్గొన్నారు



# పదవీ విరమణ పొందిన ఇంజనీర్‌కు ఘన సత్కారం చేసిన గాదె శివ చౌదరి

■ వెంకటరత్నం అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలి





**కూకట్‌పల్లి, జూలై 2, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్‌గా విశేష సేవలు అందించిన వెంకటరత్నం పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సత్యనారాయణ, రామారావు చౌదరి, కిలారు బాబు, రాజు, వెంకటరత్నం సోదరుడు నాని, కాలనీ పెద్దలు, సన్నిహితులు పాల్గొన్నారు. పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి, సత్కార ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన యువనేత శివ చౌదరి మాట్లాడుతూ... వెంకటరత్నం అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలన్నారు. కాలనీ అభివృద్ధికి ఆయన సమయం, సేవలు ఎంతో అవసరం అన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, వాటిని పరిష్కరించే దిశగా కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు. వెంకటరత్నం ఈ అభినందన కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందించేందుకు సుముఖత ప్రకటించారు

# పర్యావరణ హితైషి డాక్టర్ బిఎస్‌రావు

## ఆపరేషన్ తర్వాత ఇంటికెళ్లే వారికీ మామిడి మొక్కలు బహూకరణ



**కొత్తగూడెం జులై 2 నవభూమి:** ప్రతినిధి సమాజంలో ఒక్కొక్కరు తమ హొదాను, అవకాశాన్ని బట్టి వివిధ రకాల సేవలు అందిస్తుంటారు. అయితే ఇందులో పర్యావరణ హితంగా కొత్తగూడెంలో ప్రముఖ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ బి ఎస్ రావు అధ్భుత సేవ చేస్తున్నారు. తన వద్ద ఈ ఎన్ టి ఆపరేషన్ చేయించుకున్న వారికీ డిశ్చార్జ్ సమయంలో ఒక మొక్కను బహుకరించడం ఆనవాయితీగా కొంతకాలంగా కొనసాగిస్తున్నారు. ఎదో ఒక చిన్న మొక్క కాకుండా ఇంటిల్లిపాదికి పండ్లు తినడానికి ఉపయోగపడే విధంగా మంచి బంగినపల్లి మామిడిమొక్కలు తెచ్చి ఇలా పంపిణి చేస్తున్నారు. ఇలా ఇప్పటికి కొన్ని వేల మొక్కలు పంపిణి చేసినట్లు డాక్టర్ రావు తెలిపారు. ఇలా చేయడం తనకు ఏంతో తృప్తిని ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ





**ఖమ్మం క్రైం, నవభూమి, జూలై 2:** పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషిట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ బకాయిలపై పిడిఎస్‌యు పోరాటం

- స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి
- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రదర్శన
- 72 గంటల కళాశాల విద్యా సంస్థల బంద్







**కొత్తగూడెం జులై 2 నవభూమి ప్రతినిధి:** పి డి ఎస్ యు పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న రూ.7,200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని బుధవారం డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల విద్యా సంస్థల బంద్ చేసినట్లు పి డి ఎస్ యు నాయకులు ఒక ప్రకటన లో తెలిపారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నేటికీ రూ.7200 కోట్ల విద్యార్థుల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చి, ఆ హామీ నెరవేర్చకుండా బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా బకాయిలను గత బి.అర్.ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిల వల్ల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉంది. తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని 72 గంటల బందును విజయవంతం చేయాలని, బకాయిలు విడుదల చేయకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని, తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలన, లేని యెడల పి.డి.ఎస్.యు దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు ప్రేమ్, నాయకులు అంజలి, రవలి, అనురాధ, వీరన్న, సంపత్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం

- సిపిఐ పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు సహకారం
- పెద్దమ్మ గుడి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా అందజేత



**పాల్వంచ టౌన్ జూలై 2 నవభూమి ప్రతినిధి:** ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్షంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మిత్రుడు మాచినపల్లి రాము జ్ఞాపకార్ధంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని శేఖర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎస్ కె సైదాబీ కుమార్తె ఎస్.కె సమీరా బాసర ట్రిపుల్ ఐఐటీ లో మూడవ సంవత్సరం చదువుకుంటుంది. ఆమె పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా విద్యార్థి ఎస్.కె సమీరా తల్లికి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు సహాయం అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సాయిబాబా ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, శనగరపు శ్రీనివాస్ రావు, కొంగర అప్పారావు, దాసరి శంకరన్న, వనపర్ల జకరయ్య, రామదుగు రామాచారి, దనగాలి పద్మ, భాను, దాసరి లక్ష్మి, ఎస్.కె. సైదాబి, హాసనాబి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- ఏఐఏస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్




**పాల్వంచ టౌన్ జూలై 2 నవభూమి ప్రతినిధి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 4వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ జూలై 3 తేదీన పాల్వంచలో జరగనున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ తెలిపారు. మహాసభ జయప్రదం కొరకు బుధవారం స్థానిక చంద్రా రాజేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అజిత్ మాట్లాడుతూ ఆనాడు దేశ స్వాతంత్ర కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో అలుపెరగని పోరాటాలు చేస్తూ నిరంతరం విద్యారంగ సమస్యలపై రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ఈ నేపధ్యంలో ఈనెల 3న పాల్వంచ పట్టణ పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జిల్లా 4వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మహాసభకి పెద్ద ఎత్తున విద్యార్థులు కదలి రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు ఆలోచించే విధంగా ఈ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ అజిత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, గుగులోత్ వంశీ, నాయకులు వినయ్, రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.